ప్రజాశక్తి

గురువారం 15 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ట్రోఫీని కలెక్టర్‌కు అందజేస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా మహిళా క్రికెట్ జట్టు

జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటాలి

ఎన్‌టిఆర్ జిల్లా మహిళా క్రికెట్ జట్టుకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో రాణించిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లోనూ తమ సత్తా చూపించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆకాంక్షించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటల్లో ఎన్‌టిఆర్ జిల్లా (విజయవాడ అర్బన్ సిద్ధార్థ నగర్ వార్డు సచివాలయం) నుంచి వెళ్లిన మహిళా క్రికెట్ జట్టు ఫైనల్లో ప్రథమ స్థానం సాధించి రూ.5 లక్షల నగదు బహుమతి, ట్రోఫీలను సిఎం చేతుల మీదుగా అందుకుంది. జట్టు సభ్యులు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.డిల్లీరావును కలిసి ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి, కోచ్, మేనేజర్, నోడల్ అధికారులను కలెక్టర్ అభినందించారు. మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు చెన్నై సూపర్ కింగ్స్ దత్తత తీసుకున్న కేవైఎం విష్ణువర్ధినికి అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా మహిళల క్రికెట్ జట్టు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటి జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి పేరుతీసుకురావాలని సూచించారు. క్రీడలను ఆరోగ్యకర జీవనశైలిలో భాగం చేయడంతో పాటు మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ఉద్దేశించిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో విజయం అందించిన స్ఫూర్తితో కొత్త ఉత్సాహంతో నిరంతర సాధన చేసి పెద్ద టోర్నీల్లో విజయం సాధించాలన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) ఎస్ఎ అజీజ్, జట్టు కోచ్ ఎస్.మాధవీదేవి, మేనేజర్ ఎస్.పురుషోత్తం, నోడల్ అధికారి షేక్ అహ్మద్ తదితరులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో కార్యాలయ అధికారి ముంతాజ్ బేగం, జట్టు సభ్యులు ఎం.భావన (కెప్టెన్), ఏవై రాణి, ఎం.గీతాంజలి, కేవైఎం విష్ణువర్ధిని, ఎం.లేఖన, సయ్యద్ మహెనూర్, ఎం.పూజిత, ఎంఏ ముస్కాన్, వి.గాయత్రీదేవి, వీవీ మాధవి, కె.కీర్తి, ఐ.చందన, జి.నోషిని, లాక్షణ్య శతి నాయుడు, ఎన్.కీర్తి తదితరులు హాజరయ్యారు.

ధాన్యం డబ్బులేవీ..?

- కృష్ణాలో చెల్లించాల్సింది రూ.306.52 కోట్లు
- నెల రోజులుగా రైతుల ఎదురుచూపులు

- కృష్ణాజిల్లాలో ఆర్బీకెల ద్వారా ధాన్యం విక్రయించిన రైతుల సంఖ్య 51,750
- సేకరించిన ధాన్యం 4,59,758 మెట్రిక్ టన్నులు
- విలువ రూ.984.86 కోట్లు
- చెల్లించిన మొత్తం రూ.678.34 కోట్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

చల్లపల్లి మండల కేంద్రానికి చెందిన చిన్నకారు రైతు 75 సెంట్ల వరి కుప్ప నూర్పి ఆర్బీకె ద్వారా ధాన్యం విక్రయించారు. నెల రోజులైనా ఖాతాలో నగదు జమ కాలేదు. ట్రాక్టర్ కిరాయి, ముఠా కూలికి రూ.4 వేలకుపైగా చెల్లించాలి. ట్రాక్టర్ డ్రైవర్, ముఠా కూలీలు రోజు వారీ ఇంటి చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో రెండో పంటగా సాగు చేస్తున్న మినుముకు పురుగు, తెగుళ్ళ మందులు కొనలేకపోతున్నారు. మందులు పిచికారీ చేయకపోవడంతో 75 సెంట్లకు ఒక బస్తా దిగుబడి రాదని వాపోతున్నారు.

ఘంటసాల మండలం చిట్టూర్పుకు చెందిన మరో కౌలు రైతు తాను సాగు చేసిన ఐదు ఎకరాల్లో ధాన్యం భూ యజమానిపేరుతో ఆర్బీకెలో విక్రయించారు. మొత్తం రూ. 2,89,100 రావాల్సి ఉంది. కౌలు చెల్లించగా రూ.1.24 లక్షలకు పైగా మిగులుతుంది. పంటసాగుకు పెట్టుబడులకు తెచ్చిన అప్పులకు ఈ మొత్తం చెల్లించాల్సి ఉంది. నెల రోజులకు రూ.3 వేలకుపైగా వడ్డీ పెరిగిపోయిందని కౌలు రైతు వాపోతున్నాడు. ఇది రెండు మండలాల్లో ఈ ఇద్దరు రైతుల సమస్య మాత్రమే కాదు. ఆర్బీకెల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు నగదు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరగడంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.

2023-24 ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాజిల్లాలో అత్యధికంగా 3.54 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. పది లక్షల మెట్రిక్ (మిగతా 6లో)

దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్‌బాబు, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు,

సంజీవయ్య సేవలు ఆదర్శనీయం

... వార్తలు లోపలి పేజీల్లో

నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

డిమాండ్ల సాధనకు సంఘటితంగా పోరాడతాం : విద్యాసాగర్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలు చెల్లించాలని, 30 శాతం ఫిట్‌మెంట్‌తో 12వ పిఆర్‌సి ప్రకటించాలని, జిపిఎస్, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ఎన్‌టిఆర్ జిల్లా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి నాగలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి వి.శ్రీనివాసరావు సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు సాధించేంత వరకు ఉద్యోగుల శాంతియుత ఆందోళన కొనసాగుతుందని, డిమాండ్ల సాధనకు ఉద్యోగులు మరోసారి సంఘటితం కానున్నారని అన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిన ప్రతిసారి కేవలం మాటలే తప్ప ఒక్క సమస్యను కూడా సంపూర్ణంగా పరిష్కరించలేదన్నారు. తాము ప్రభుత్వం వద్ద దాచుకున్న డబ్బులకు కూడా గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. ఉద్యోగులతో పాటు పెన్షనర్లను కూడా ఈ ప్రభుత్వం (మిగతా 6లో)

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి నాగలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశాలు

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

విద్యార్హత: ఇంటర్, ఆ పైన..

విలేకరులు కావాల్సిన కేంద్రాలు:

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరంలో నాలుగు ఖాళీలు
- విజయవాడ రూరల్
- జి.కొండూరు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- పామర్రు
- నాగాయలంక
- గూడూరు
- కృత్తివెన్ను
- నందివాడ

ప్రాథమిక అర్హతలు :
- తెలుగులో స్పష్టంగా రాయగల నైపుణ్యం
- జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రాథమిక అవగాహన
- కంప్యూటర్ తెలుగు టైపింగ్
- ఏదైనా తెలుగు పత్రికలో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత..

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
అరవింద హైస్కూల్ వద్ద, తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

ముక్త్యాల రాజా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నాగార్జున సాగర్ ఆనకట్ట ప్రదాత, అపర భగీరథుడు ముక్త్యాల రాజా వాసిరెడ్డి రామ గోపాల కృష్ణ మహేశ్వరప్రసాద్ విగ్రహావిష్కరణ కార్యక్రమం బుధవారం జగ్గయ్యపేటలోని పద్మావతి నగర్‌లో అట్టహాసంగా నిర్వహించారు. శ్రీమతి వెలగపూడి ఇందిరాదత్‌తో కలిసి ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను విగ్రహావిష్కరణ చేశారు. ఉదయభాను మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు ముక్త్యాల రాజా చేసిన అవిరళ కృషి మరువలేనిదని కొనియాడారు. ముక్త్యాల రాజా రాజా వాసిరెడ్డి రామగోపాలకష్ణ మహేశ్వర ప్రసాద్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో నెట్టెం శ్రీ రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు.

శ్మశానవాటిక శుభ్రం

ప్రజాశక్తి - విసన్నపేట : తెల్లదేవరపల్లి గ్రామపంచాయతీలో తాళ్లచెరువు పక్కనగల ఎస్సీ కమ్యూనిటీ శ్మశాన వాటికలో బుధవారం జంగిల్ శుభ్రం చేయించారు. ప్రజల విన్నపం మేరకు గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి శ్మశాన వాటికలో ఈ పనులు చేయించారు గ్రామ టిడిపి నాయకులు రాయల.సురేష్ పర్యవేక్షించారు.

పనులు ప్రారంభిస్తున్న సామినేని ఉదయభాను

వేదాద్రి ఆలయ సత్రం పునరుద్ధరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రూ. 2కోట్లతో వేదాద్రి ఆలయ సత్రం అదనపు గదులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. మండలం లోని వేదాద్రి గ్రామం లో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ సత్రాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నుండి మంజూరైన 2 కోట్ల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్తలు వెలగపూడి ఇందిరాదత్తుతో కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారు. సామినేని మాట్లాడుతూ ఆలయ సత్రాలను అభివృద్ధి చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించి అదనంగా గదులు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. వేదాద్రి దేవాలయానికి మరిన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పర్యాటక కేంద్రంగా చేసి టూరిజం బోటింగ్ ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ హేమలత దేవి, నాయకులు, కార్యకర్తలు, దేవాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ నెల 16వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలోని 31వ వార్డ్ విష్ణు ప్రియ నగర్ జాతీయ రహదారికి పక్కన ఏర్పాటు చేసిన150 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు జగ్గయ్యపేటకు రానున్న దష్ట్యా ఏర్పాట్లును ఏ.సి.పి డాక్టర్ రవి కిరణ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు లతో కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయనున్న సభా వేదికను, కార్యక్రమ షెడ్యూల్ వివరాలను సంబంధిత అధికారులతో కలిసి ఉదయభాను చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే ఇది రెండో స్థానంలో నిలుస్తుంది అన్నారు. జగ్గయ్యపేట సుందరీకరణలో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య, కొలగాని రాము, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్లు నంబూరి రవి, అల్లూరి భాస్కర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్ గింజుపల్లి కష్ణ,

పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - నందిగామ : మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు హామీలను అమలు చేయాలి లేని పక్షంలో సమ్మెబాట పడతామని సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు 16 రోజుల సమ్మె కాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 16 రోజుల సమ్మె కాలవేతనం, మంత్రులు అధికారుల సమీక్షంలో ఒప్పుకొని ఇప్పుడు పని చేస్తేనే 16 రోజులు సమ్మె కాల వేతనాలు ఇస్తామని అని చెప్పటం సరైనది కాదన్నారు. పనితో సంబంధం లేకుండా 16 రోజులు సమ్మె కాలం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె విరమించిన మూడు రోజుల్లోనే పెంచిన వేతనాలు జీవో ఇస్తామని ఇంతవరకు నెల రోజులైనా జీవోలు విడుదల చేయ లేదన్నారు. తక్షణమే పెంచిన వేతనాలు జీవోను విడుదల చేయాలని డిమాండ్

ధర్నా చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

చేశారు. లేనిపక్షంలో సమ్మె విరమించేటప్పుడే ప్రభుత్వానికి చెప్పాము తాత్కాలిక సమ్మె వాయిదా వేస్తున్నామని, మరల సమ్మె కొనసాగిస్తామని చెప్పేసి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకు ఈ ధర్నా సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దాసవరపు సైదా, అధ్యక్షుడు సలికేటి నరేష్,పుట్టా మాణిక్యం, బేబీ, నాగరాజు పాల్గొన్నారు.

ఎడ్యుటెక్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని రైతు పేట ట్రెండ్స్ బిల్డింగ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎడ్యుటెక్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్ బుధవారం ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు మెరుగైన సూచనలు, సలహాలందించాలని సూచించారు. మన నందిగామ ప్రాంతంలో ఇటువంటి కన్సల్టెన్సీ కార్యాలయాలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు అందుబాటులో ఉన్నత విద్య కొరకు ప్రఖ్యాత యూనివర్సిటీల వివరాలు, వారి గైడ్‌లైన్స్ తదితర సమాచారం లభిస్తుందని పేర్కొన్నారు. తద్వారా వారి భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు

ఎంఎల్‌సిని అభినందిస్తున్న దృశ్యం

తెలిపారు. కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, చైతన్య కాలేజి ప్రిన్సిపాల్ అమరనేని కార్తీక్, హోమియో వైద్యులు డాక్టర్ కాపా భానుప్రసాద్, టిడిపి నాయకులు యెచూరి రాము, కొండూరు వెంకట్రావు, సిపిఎం నాయకులు చనుమోలు సైదులు, ఖాసిం, కటారపు గోపాల్, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొని నిర్వాహకులు ఆవుల గోపి, సయ్యద్ లాల్ సలామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

తిరుమలగిరి అభివృద్ధిపై సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సాధారణ సమావేశం బుధవారం ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరిగిరి రవీంద్ర భరద్వాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ధర్మకర్తలు దర్శి వెంకటేశ్వర్లు, చింతల నరసింహారావు, లింగగిరి రాంబాబు, గుగులోతు మంగ, నెల్లూరి రమాదేవి, ఎక్స్ అఫిసియో మెంబర్ తిరునగిరి రామకృష్ణమాచార్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి డి.శ్రిరామవరప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు స్వామి వారి కొండ చుట్టూ గిరి ప్రదక్షణ, కోనేరు రిమోడల్, సిబ్బందికీ శాలరీ పెంపుదల, పులిహోర తయారు కొండ పైకి మార్చుట, కళ్యాణ్ మండపం, ఆర్చి గేట్, స్వామి వారి మెట్టులు ముందు షెడ్ ఏర్పాటు చేయుటకు టెండర్లు పిలుచు విషయం గురించి, భక్తులు కోసం లిఫ్ట్, స్వామి వారి ప్రచార రథం దాతలు సహాయంతో ఏర్పాటు చేయటం, సమాచారం కేంద్రం, శివాలయం వద్ద మరియు ఘాట్ రోడ్డు నందు బాత్ రూమ్ కాంప్లెక్స్, కేశఖండనశాల మార్పు, పొంగలు షెడ్ మార్పు సాధ్యసాధ్యలు గురించి చర్చించి తీర్మానాలు చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి డి.శ్రిరామవరప్రసాదరావు తెలిపారు.

గ్రంథాలయాల సందర్శన

విజయవాడ : ఠాగూర్ స్మారక గ్రంథాలయాన్ని చెన్నైలోని బ్రిటిష్ కౌన్సిల్‌కు చెందిన లైబ్రరీస్ డైరెక్టర్ టి.విజయలక్ష్మి, విభాగాధిపతి మేఘా కక్కర్‌తో కలిసి గ్రంథాలయాలు, పాఠశాలలను సందర్శించారు. ఇందులో భాగంగా ఠాగూర్ గ్రంథాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎం.అర్.ప్రసన్న కుమార్, డిప్యూటీ డైరెక్టర్ పీర్ అహ్మద్, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులు జీను మహేష్, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ, కార్యదర్శి ఎం.వి.డి.టి.నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు, పరిషత్ సభ్యులు మహేష్, ఠాగూర్ గ్రంథాలయంలోని ప్రతీ విభాగాన్ని వివరించారు. బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ టి.విజయలక్ష్మి గారు మాట్లాడుతూ ఈ

ఠాగూర్ గ్రంథాలయం చాలా బాగున్నది అని పేర్కొన్నారు. పౌర గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయటంతో పాటు, ఉచిత సాఫ్ట్‌వేర్ పాలసీపై పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు వారితో చర్చించారు. పటమట బాలుర పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో సౌకర్యాలు, నాడు నేడు, మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థులకు టాబ్స్ మొదలగు వాటిని పరిశీలించారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - మైలవరం : కృష్ణామిల్క్ యూనియన్, విజయ డైరీ ఆధ్వర్యంలో బుధవారం చిలుకూరు వారిగూడెం గ్రామంలోని పాల కేంద్రం వద్ద ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు అప్పిడి సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలలో ఒకసారి పాడి గేదెలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 60 పాడి గేదెలను పరీక్షించి అవసరమైన వారికే మందులు అందజేశామన్నారు. డాక్టర్ సిహెచ్.రాజేష్ మాట్లాడుతూ

పాడి గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రాజేష్

ఎఫ్‌ఎండి వ్యాక్సిన్ తప్పనిసరిగా గేదెలకు వేయించాలన్నారు. ప్రతి 3 నెలలకు డివామింగ్, సూడి పరీక్షలు తప్పనిసరిగా చేయించాలన్నారు. సూడి గేదెలకు మినరల్ మిక్చర్, దాణా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం ఆవుల రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెన్నులు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని విజ్ఞాన్ స్కూల్‌లో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి సరస్వతీ దేవికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు లాంఛనంగా 10వ తరగతి సిలబస్‌ను ప్రారంభించి ప్రతి విద్యార్థికి ఒక పెన్ను బహూకరించారు.

బియ్యం వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నడిచే రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి మండలంలోని పోచంపల్లి గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి 100 బియ్యం బస్తాలు వితరణగా అందజేశారు. ఈ బియ్యం బస్తాలను నిర్వాహకులైన జివిడి ప్రసాద్‌కి అందజేశారు.

సంజీవయ్య జయంతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో మాన్యశ్రీ దామోదరం సంజీవయ్య జయంతి ఉత్సవ మహోత్సవాలను బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంజీవయ్య చిత్రపటానికి పూల మాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కొండా రాజకుమార్, పల్లి పాము లక్ష్మయ్య, సూరి రాజు మాస్టారు, ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - మైలవరం : సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ఐసిడిఎస్ ప్రాజెక్టు మైలవరం పరిధిలో అంగన్వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఒ పుష్పలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్డిగూడెం మండలం కోనపు రాజ పర్వలో బిసిఎ 1, ఇబ్రహీంపట్నం మండలం దొనబండలో 1 జనరల్‌కు కేటాయించడం జరిగిందన్నారు. స్థానికులైన మహిళా అభ్యర్థులై ఉండవలెనని, 10వ తరగతి పాసై ఉండాలని 21 సంవత్సరం నుండి, 35 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రం జతపర చాలని, నివాస ధ్రువపత్రం, ఆధార్, రేషన్ కార్డు జతపరచాలని ఈ నెల 20వ తేదీ లోపు మైలవరంలోని సిడిపిఒ కార్యాలయంలో స్వ యంగా దరఖాస్తు అందజేయాలని సూచించారు.

కళానాట్యమండలి వార్షికోత్సవం

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : శ్రీసాయి హృదయ కళానాట్య మండలి వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. హనుమంతరాయ గ్రంథాలయంలో బలిజేపల్లి లక్ష్మీకాంతం కవి రచించిన సత్య హరిచంద్ర నాటకం ప్రదర్శించారు. జిజికె ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన సత్య హరిచంద్ర నాటకం ప్రేక్షకుల మన్ననలను పొందింది. దీనిలోని పాత్రధారులు డాక్టర్ బాసురెడ్డి కృష్ణాజిల్లా కల్చరల్ ప్రోగ్రామ్ ప్రెసిడెంట్ గుమ్మడి విజయకుమార్ ఆ గురు త్రినాథ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తీరంలో గస్తీ పెంపు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలోని తీర ప్రాంతంలో గస్తీ వ్యవస్థను పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి తీర ప్రాంత భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీర ప్రాంత సెక్యూరిటీ పోలీస్ స్టేషన్లలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గిలకలదిండి, ఒర్లగొందితిప్ప, పాలకాయతిప్ప మూడు తీర ప్రాంత పోలీస్ స్టేషన్లకు కాంపౌండ్ వాల్, అప్రోచ్ రోడ్ల నిర్మాణం, నీటి వసతి, వీధిలైట్ల ఏర్పాటుకు అంచనాలు రూపొందించి రిపోర్టు సమర్పించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మంగినపూడి, పెదగొల్లపాలెం బీచ్ లతోపాటు గిలకలదిండి, ఒర్లగొందితిప్ప, పాలకాయతిప్ప తీర ప్రాంత సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ల వద్ద హెచ్చరికల బోర్డులు, సీసీ కెమెరాలు, వాచ్ టవర్ల ఏర్పాటుకు అందుబాటులో గల నిధులను సమకూర్చునున్నట్లు కలెక్టర్ తెలిపారు. పండుగలు, వారాంతపు రోజులలో బీచ్ సందర్శకులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా బీచ్ ల వద్ద నిపుణులైన గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కస్టమ్స్ ప్రివెంటివ్ కమిషనరేట్ జాయింట్ కమిషనర్ కే మురళీధర్ ఐఆర్ఎస్, అడిషనల్ ఎస్పీ జి వెంకటేశ్వరరావు, మెరైన్ అడిషనల్ ఎస్పీ జిబిఆర్ మధుసూదనరావు, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ ఏ చంద్రశేఖర్, కలెక్టరేట్ సమన్వయ విభాగం సూపరింటెండెంట్ వై దుర్గా కిషోర్ ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : మండల కేంద్రమైన బాపులపాడు హనుమాన్నగర్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తు న్నట్లు టిడిపి నాయకులు స్థానిక రెవిన్యూ సిబ్బందికి సమాచార మందించడంతో ఘటనా స్థలానికి వచ్చిన వీఆర్ఎ చైతన్య, శివయ్యలు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక 45వ డీలరు వద్ద తూకం వేయించి 200 కజీలుగా నమోదు చేసి డీలరు అప్పగించారు. ఏమీయు వ్యాన్ డ్రైవర్పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న బియ్యం

మైనర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు నడుపుతున్న మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని, వాళ్ళ తల్లి తండ్రులను పిలిపించి, వారికి కౌన్సిలింగ్ నిర్వమించారు. ఇకపై ఎవరైనా మైనర్లు వాహనాలు నడిపితే, మైనర్లతోపాటు వాళ్ళ తల్లిదండ్రులకు, వాహనాలు ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సందీప్ తెలిపారు.

బియ్యం గహపకరణాలు అందజేస్తున్న ఇండియన్ రెడ్ ట్రస్ట్ సొసైటీ సభ్యులు

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : పంచాయతీ పరిధిలోని వసుమట్ల గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గహాలు దగ్ధమైన పొనుగు మాటి రాఘవులు, ఏడుకొండలు నాగబాబు కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున బియ్యం వంట పాత్రలు కూరగాయలు అందజేశారు. బుధవారం సంఘటన స్థలానికి వెళ్లి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ అధ్యక్షు లు వంగర శేషగిరిరావు ఆధ్వర్యంలో తాసిల్దార్ ఎం సునీల్ కుమార్ చేతుల మీదుగా 50 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు, వంట సామాగ్రి అందజేశారు. కాగా అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ అధికారి వివి ప్రసాద్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ వీర కుమారి, ఆర్ ఐ సి హెచ్ చైతన్య, కళాశాల సిబ్బంది బచ్చు ఆదినారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

భూహక్కు చట్టంతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన భూహక్కు చట్టం ద్వారా ప్రజల స్థిరాస్తులకు రక్షణ ఉండదని సీనియర్ న్యాయవాది, అజ్మతున్నీసా బేగం పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూ హక్కు చట్టం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహిళా న్యాయ వాదులు జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ దేవత విగ్రహం ఎదుట నిరసన నిర్వహించారు. సీనియర్ న్యాయవాది, జిల్లా కోర్టు మాజీ ప్రభుత్వ న్యాయవాది, అజ్మతున్నీసా బేగం మాట్లాడుతూ స్వాతంత్రం ముందు నుంచి కూడా భూ హక్కు చట్టం, భూ హక్కులు నిర్ణయించే హక్కు సివిల్ కోర్టులకు ఉండేదన్నారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం సివిల్ కోర్టు ల పరిధి నుంచి ఆ చట్టాన్ని తీసివేయడం వలన ప్రజలు తగిన న్యాయం పొం దలేరన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు, పి రూపారాణి, బి జగతి శ్రీ, వేమూరి మణి, సిహెచ్ లావణ్య, వి శరణ్య, పి రామని, కే ప్రియ సుధా, జి రమాదేవి, ఎస్ కాంతి శ్రీ తదితర మహిళ న్యాయవాదులతో పాటు మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, కొట్టి రఘురాం, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, టి బాబురావు, బి గోపి తదితరులు పాల్గొన్నారు.

నేడు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం రిటైడ్ ఉద్యోగుల భవనం నందు ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం1 వరకు నిర్వహిస్టమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు కష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ పరిక్షలు, టెస్టులు నిర్వహిస్తారన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమలో సంఘం కార్యదర్శి, షేక్ ఆదాంవల్లి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి గ్రామ పంచాయతీ నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టి అభివద్ధికి బాటలు వేసినట్లు సర్పంచ్ పైడిపావుల కష్ణకుమారి తెలిపారు. చల్లపల్లి నారాయణరావు నగరులో జిఎస్బీ నిర్మాణ పనులకు సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఈవో పీ.మాధవేంద్రరావులు బుధవారం భూమి పూజ చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. నారాయణరావు నగర్లోని గురుకుల పాఠశాల నుంచి 90 మీటర్లు రహదారిని, అజిత్ కపిల్ ఇంటి నుంచి పంట పొలాల వరకు జిఎస్బీ రహదారి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే నారాయణరావునగర్లో గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర వెంట్రప్రగడ వెంకటలక్ష్మి ఇంటి నుంచి యద్దనపూడి సుబ్రహ్మణ్యం ఇంటి వరకు 23 మీటర్ల జిఎస్బీ రహదారి నిర్మాణం చేస్తున్నట్లు సర్పంచ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది భవాని, ఉప్పాల రంగ, కొల్లి మురళి, నాగబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దిగొచ్చే వరకు పోరాటం : జెఎసి

అవనిగడ్డలో...

చల్లపల్లిలో...

ప్రజాశక్తి-గన్నవరం : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని లేదంటే పోరాటాన్ని ఉధతం చేస్తామని జేఏసీ నాయకులు సాంబశివరావు, విద్యాసాగర్, వరప్రసాద్ పిలుపునిచ్చారు. జేఏసీ పిలుపులో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. రెవెన్యూ కార్యాలయం ఎదుట సాయంత్రం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం విడతల వారీగా పోరాటం సాగుతుందన్నారు. అనంతరం రెవెన్యూ అధికారి అనురాధకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నవ భారతి, శివ ప్రసాద్, వెలివెల వంశీ, రవి, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు .**ప్రజాశక్తి-చల్లపల్లి :** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ఏపీ జేఏసీ నాయకులు తోట సుధాకరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం చల్లపల్లిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో చల్లపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారుకు సమస్యతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఘంటసాల కష్ణమోహన్, పేర్ని మాధవేంద్రరావు, పురిటిగడ్డ పంచాయతీ ఈఓ పీ.రాంబాబు, నందం బాబూరావు, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్యాంసన్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న లక్ష్మి, టైపిస్ట్ వైఎస్ఆర్ ప్రసాద్, రామలక్ష్మి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 11వ పి ఆర్ సి కు చెందిన వివిధ రకాల బకాయిలు డిఎ, ఎరియర్స్, ఏపీ జెఎల్ ఐ , అర్జిత సేవలు జిపిఎఫ్ కు సంబంధించిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యంతర భతి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ ఎం సునీల్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు, ఏపీ ఎన్జీవోస్ దివి యూనిట్ అధ్యక్షులు ఎస్ సురేష్, డి పద్మ, ఆర్ అనురాధ, ఆర్టీసీ యూనియన్ నాయకులు టి బాలాజీ, ఏ కుమార్ పెన్షనర్ల సంఘం నాయకులు అబ్దుల్ అజీజ్, పుట్టి కష్ణుడు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జెఏసి నాయకులు షేక్ ఫరీద్‌బాషా, డి.చంద్రశేఖర్, జి.రాజేంద్రప్రసాద్, పూజేశ్వరరావు, నిర్మల ఫ్లోరేన్స్, విద్యావతి, తదితరులు ఆర్‌డివో కార్యాలయ ఏఓకు వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం స్థానిక ఎన్‌జివో కార్యాలయం నుండి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జెఏసి నాయకులు నల్ల బ్యాడ్జిలు పెట్టుకున్ని ర్యాలీగా ఆర్‌డివో కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే ఉద్యోగుస్తులు ప్రభుత్వం నుండి రావలసిన 25వేల కోట్లు వెంటనే చెల్లించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పాల్గొన్నారు.

గన్నవరంలో...

గుడివాడలో...

రైతులపై పోలీసుల దాడి ఆక్షేపణీయం

ప్రజాశక్తి-గన్నవరం : ఇచ్చిన హామీల అమలు కోసం ఢిల్లీకి రావాలనుకున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం దమనకాండ సాగించడం ఆక్షేపణీయమని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్.సాంబశివరావు విమర్శించారు. అన్నదాతలకు మోదీ ప్రభుత్వం వెన్నుపోటు పొడించిందని, హామీల అమలు కోసం డిమాండ్ చేస్తే కర్కశంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 'మోదీ సర్కార్ కి గ్యారెంటీ' అని కేంద్రం డప్పుకొట్టుకుంటోంది కానీ అది పూర్తిగా బూటకమని దుయ్యబట్టారు. ప్రభుత్వ తీరును ఖండించారు. తమ డిమాండ్ల సాధన కోసం రైతులు ఢిల్లీకి కదం తొక్కగా వారిని సరిహద్దుల వద్ద అడ్డుకునేందుకు భారీగా బలగాలను కేంద్రం మోహరించిందన్నారు. బాష్పవాయువు, జలఫిరంగులు ప్రయోగించిందనీ, రైతులను అడ్డుకునేందుకు సిమెంటు బ్లాకులు, పదునైన మేకులు, ముళ్ల కంచెలు, భారీ బారికేడ్లను రోడ్లను మూసివేసిందన్నారు. బీజేపీ హటావో, దేశ్ బచావో నినాదంతో జనసమీకరణ ద్వారా గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలు విజయవంతం చేస్తామని ప్రకటించారు.

రోడ్డు ప్రమాదాలపై బస్సు డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : రోడ్డు ప్రమాదాలపై బస్సు డ్రైవర్ లకు అవగాహన ఉండాలని నందిగామ ఆర్‌టిఒ ఎం.పద్మావతి, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నారాయణ రాజు పేర్కొన్నారు. బుధవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా తేదీ నందిగామ ఆర్టీసీ బస్టాండ్‌లో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించే దిశగా బస్ డ్రైవర్లు, ప్రయాణికులతో కలిసి రోడ్డు సేఫ్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ ఆర్‌టిఒ ఎం.పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం - సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం లాంటివి చేయకూడదన్నారు, వాహనాలు అధిక స్పీడ్‌తో

నడపకూడదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్‌కు అనుగుణంగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కంట్రోలర్ ఏడుకొండలు, నందిగామ పాల్గొన్నారు.

క్యూట్ కిడ్స్ ప్యారడైజ్ ప్లే స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వసంత పంచమి పర్వదినం సందర్భంగా వించిపేట శ్రీవిద్యాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యూట్ కిడ్స్ ప్యారడైజ్ ప్లే స్కూల్‌ను కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ వి. నారాయణరావులు బుధవారం ప్రారంభించారు. అనంతరం రెండు, మూడు సంవత్సరాల చిన్నారులకు మేయర్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 63 మంది చిన్నారులతో తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీవిద్యాంజలి నూతన బ్రాంచి క్యూట్ కిడ్స్ ప్యారడైజ్ ప్లే స్కూల్‌ను కెబిఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు ప్రారంభించారు. గౌరవ అతిథులుగా జనాబ్ ఎంఎస్.బేగ్, ఎంఎ. ఖదీర్, ఎ. అప్పారావు, మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి పాల్గొన్నారు. ప్రత్యేక అతిథులుగా టూటౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి. గణేష్, ఎంఈవో

స్కూల్‌ను ప్రారంభిస్తున్న నారాయణరావు

సోమశేఖర్ నాయక్, విశిష్ట అతిథులుగా ఎస్‌కె. ఆసిఫ్, పోతిన వెంకట మహేష్, ఆత్మీయ అతిథులుగా కార్పొరేటర్లు ఎస్.పూర్ణచంద్రరావు, మరుపిళ్ల రాజేష్, బోయి సత్యబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుప్పాల శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా. గానుగుల యుగంధరాచార్య పండితులను ఘనంగా సన్మానించారని పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. **విస్సన్నపేట** : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ బాషా, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు పాల్గొన్నారు. **అజిత్‌సింగ్ నగర్** : రైల్వేస్టేషన్ మెయిన్ గేట్ వద్ద ఆటో కార్మికులతో సిఐటియు గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ పాల్గొని ఆటో కార్మికులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తిప్పికొట్టాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని ఆటో కార్మికులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు సిఐటియు కార్యదర్శి డి.కోటయ్య పాల్గొన్నారు. **మైలవరం** : మైలవరంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ దేశ సంపదను వారికి దోచిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందన్నారు. ఈ నెల 16 జరిగే సమ్మెలో అని వర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **వత్సవాయి** : మండలంలో సిఐటియు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిఐటియు మండల కార్యదర్శి బి.రాము పాల్గొన్నారు. **తిరువూరు** : కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వర్లు, తిరువూరు బిల్డింగ్ యూనియన్ యూ నియన్ అధ్యక్షులు నల్లగొర్ల బద్రి పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం** : కొండపల్లి పారిశ్రామిక వాడలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీ వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. **ఇబ్రహీంపట్నం** : కొండపల్లి పారిశ్రామికవాడలోని హెచ్‌పిసిఎల్ ఆయిల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు గేటు మీటింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడారు. **విజయవాడ అర్బన్** : కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పేరుతో దేశవ్యాప్తంగా సమ్మెకు భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని పటమట వద్ద పోస్టర్ ఆవిష్కరించారు.

దుర్గమ్మను దర్శించుకున్న జడ్జి ప్రసాదరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా చైర్మన్ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ చైర్మన్

'దుర్గమ్మ సరస్వతీ అలంకార దర్శనం నేపథ్యంలో వీణాకచేరి'

వసంత పంచమి సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మ వారు వీణాధారియై సరస్వతిగా దర్శనం ఇస్తున్న తరుణంలో ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ధర్మపథం వేదికపై బుధవారం విశేషరీతిలో వీణాకచేరి కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర మహతీ సంగీత సమితి, విజయవాడ వారు 11 మంది కళా బందం వారిచే బుధవారం ఉదయం 11 గంటల నుండి అమ్మ వారి సన్నిధిలో ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శన యాత్రికులను, భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రదర్శన చేసిన కళా బందంకి ఆలయ అధికారులు దర్శనం కల్పించి, ప్రసాదం ఏర్పాటు చేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ బుధవారం సరస్వతీ దేవిగా విద్యార్థులకు, యాత్రికులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ వైదిక కమిటీ సభ్యులు, వేదపండితులు, అర్చకులు, కార్యనిర్వాహక ఇంజనీర్లు కె.వి.ఎస్.కోటేశ్వర రావు, ఎల్.రమాదేవి, సహాయ కార్యనిర్వాహణాధికారి వార్లు పి.చంద్రశేఖర్, పి.సుధారాణి, ఎన్.రమేష్, జంగం శ్రీనివాసం పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ కర్నాటి రాంబాబు అమ్మవారిని దర్శించుకున్న విద్యార్థులకు ఒక కలం, శ్రీ అమ్మవారి (పాకెట్ సైజు) ఫొటో, శ్రీ అమ్మవారి రక్షాకంకణం, కుంకుమ, లడ్డు ప్రసాదం ఉచితంగా పంపిణీ చేశారు. పంచమి సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం చేసిన ఏర్పాట్లను చైర్మన్ పర్యవేక్షించారు.

ప్లాటినమ్ ఆభరణాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పురుషులకు సంబంధించి ప్రత్యేకంగా మెన్ ఆఫ్ ప్లాటినమ్ పేరుతో సరికొత్త ఆభరణాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్లాటినమ్ షోరూమ్ మేనేజర్ ఎస్.రామ్మనోహర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్లాటినం ఆభరణాలను పురుషులు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే 95 శాతం స్వచ్ఛమైన అరుదైన ప్లాటినం నుండి ఆభరణాలను రూపొందించినట్లు తెలిపారు. నెక్‌చేర్ ఐటమ్స్, రిస్ట్‌వేర్, ఉంగరాలు ప్రత్యేకంగా తయారుచేయించినట్లు తెలిపారు. రంగుల రత్నాలతో ఉంగరాలతో పాటు, మెన్ ఆఫ్ ప్లాటినమ్ తాజా శ్రేణి ప్రత్యేకమైన డిజైన్ ట్రెండ్‌లను కలిగిఉన్న ఇతర ఆభరణాలను కూడా అందిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ప్లాటినం రోజ్‌గోల్డ్ స్వర్ణంతో మిళితం చేసి రెండు టోన్‌ల బ్రాస్‌లెట్‌లను అందిస్తున్నారు.

నిత్యాన్నదానానికి రూ.10 లక్షలు విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయంలో ప్రతిరోజు జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన కె.రత్నాకర్‌రావు, లక్ష్మి, కుటుంబ సభ్యులు బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా రూ.10 లక్షలు దేవస్థానానికి చెక్కు రూపంలో అందజేశారు. ఉపముఖ్యమంత్రితో పాటు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఏఈలున్నారు. దాతకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనము కల్పించి వేదాశీర్వచనం కల్పించి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు : ఆసిఫ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి చెప్పిన విధంగా అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి దక్కిందని పశ్చిమ నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త

సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందిస్తున్న షేక్ ఆసిఫ్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి

షేక్ ఆసిఫ్ అన్నారు. బుధవారం 47వ డివిజన్‌లో గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుండి ప్రారంభించిన కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త షేక్ ఆసిఫ్, నగర మేయర్ రాయిన భాగ్యలక్ష్మి, 47వ డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగా.బాబు ఆధ్వర్యంలో డివిజన్‌లో పలువురిని కలిసి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆసిఫ్ మాట్లాడుతూ ఇప్పటికే పశ్చిమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయ న్నారు. రానున్న రోజుల్లో మరలా వైసిపిని గెలిపిస్తే మరింత అభివృద్ధికి పాటుపడతానని ఆసిఫ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు, రాష్ట్ర చైర్మన్లు, రాష్ట్ర డైరెక్టర్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

16న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిరుద్యోగి యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగపర్చుకోవాలని, కేశినేని ఫౌండేషన్ అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో టిఎన్ఎస్ఎఫ్ సహకారంతో ఈ నెల 16వ తేదీన మెగా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు ఆర్. మాధవ్ చెప్పారు. బుధవారం కొత్తపేటలోని కెబిఎన్ కాలేజీ తదితర ప్రాంతాల్లో మెగా జాబ్ మేళా కరపత్రం అంటించడం జరిగింది. టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ మాట్లాడారు.

ఫ్యూచర్స్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అమెజాన్ ఫ్యూచర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి ఎం.ఎస్.కె. ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ కింద, లీడర్‌షిప్ ఫర్ ఈక్విటీ, క్వెస్ట్ అలయన్స్, పాఠశాల విద్య శాఖ ఆధ్వర్యంలో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈవిద్యా కార్యక్రమంలో తొలుత శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలో ప్రారంభిస్తున్నామని త్వరలో అన్ని జిల్లాల్లో ప్రారంభించే విధంగా ఇప్పటికే ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 10 వేల మంది విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ విద్యను అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

ధ్వజస్తంభ మహోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ మల్లేశ్వరస్వామివారి ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా నూతన ధ్వజస్తంభసహిత స్వర్ణశిఖర కుంభాభిషేక మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులు జరిగే ప్రత్యేక పూజలకు ఇంద్రకీలాద్రిపై అంకురార్పణ కార్యక్రమం బుధవారం జరిగింది. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు ఆచార్యాది ఋత్విక్‌వరుణ దీక్షాధారణ స్వీకరించారు. ఈ విశేషకార్యక్రమాలలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. సుజాత, ధర్మకర్తల మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, శివాలయ నిర్మాణానికి సహకరించిన దాత సంగా నరసింహారావు, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానాచార్య శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి అమ్మ వారిని దర్శించుకున్నారు.

యోగా సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం ఎన్.టి.ఆర్.రోడ్‌లోని రావూరి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్సల్ యోగా సెంటర్‌ను శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్ బుధవారం ప్రారంభించి, యోగా గురువు గాడిపర్తి సీతారాంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవన విధానంలో మానసిక ప్రశాంతతకు, ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రతిరోజు యోగా చేయటం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు నయం కావడంతో పాటు, శరీరంలో నూతన ఉత్తేజాన్ని... మానసికంగా సృజనాత్మక శక్తిని పెంచుతుందన్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల దగ్గర నుంచి వయోవృద్ధుల వరకు యోగ ఎంతో ఉపయుక్తమన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గుంటూరులో కలుషిత నీరు తాగి మద్దెల పద్మ అనే గిరిజన బిడ్డ చనిపోయిన విషయం తెలిసిన వెంటనే విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసిపి నాయకులు, ఏపీ ట్రైకార్ డైరెక్టర్ మద్దిల రామకష్ణ బాధిత కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పి తనవంతు తక్షణ సాయంగా రూ. 10 వేలు అందచేసి ధాత్వత్యం చాటుకున్నారు.. అలాగే జిల్లా కలెక్టర్‌తో, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి పద్మ కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా రు.5 లక్షలు చెక్కును పంపిణీ చేశారు. కాగా వెంటనే స్పందించి పద్మ కుటుంబానికి అండగా నిలబడిన మద్దెల రామకష్ణ చేసిన సహాయం ఎనలేనిదని గిరిజన నాయకులు ఎం. రామకష్ణ పేర్కొన్నారు.

ఆటోవాలాగా ఎమ్మెల్యే మల్లాది

ప్రజాశక్తి - విజయవాడ : నిత్యం ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ పనుల్లో బిజీగా కనిపించే ఎమ్మెల్యే మల్లాది విష్ణు హఠాత్తుగా ఆటో డ్రైవర్‌గా కనిపించారు. వివరాల్లోకి వెళితే... ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే వస్తున్నారన్న విషయం తెలుసుకున్న ఆయన అభిమాని తాను నూతనంగా కొనుగోలు చేసిన ఆటోను తన అభిమాన నేత చేతుల మీదుగా ప్రారంభించాల నుకున్నారు. వెంటనే అభిమాని కోరిక మేరకు ఆటోను ప్రారంభించిన ఎమ్మెల్యే కిలోమీటర్ వరకు ఆటో నడిపారు.

ముత్యాల తలంబ్రాలు సిద్ధం

పెనుగంచిప్రోలు : ఈ నెల 23వ తేదీన జరుగ నున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి వార్షిక కళ్యాణ మహోత్సవానికి సంబం ధించి ఆలయ అధికారులు ముత్యాల తలం బ్రాలు బుధవారం సిద్ధం చేశారు. అమ్మవారి కళ్యాణానికి ఆలయ కార్యనిర్వహ ణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె రమేష్ నాయుడు, చైర్మన్ శ్రీనివాసరావు ధర్మకర్తలు తలంబ్రాలు కలిపారు.

16న బంద్ జయప్రదం కోరుతూ కరపత్రాల పంపిణీ

చల్లపల్లిలో...

గన్నవరంలో...

హనుమాన్‌జంక్షన్‌లో...

పెడనలో...

ప్రజాశక్తి-గన్నవరం : బిజెపి అనుసరిస్తున్న రైతు కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనాలని కోరుతూ బుధవారం సూరంపల్లిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మల్లంపల్లి ఆంజనేయులు, కళ్ళం వెంకటేశ్వరరావు, బెజవాడ తాతబ్బాయి, రమేష్, సోమిశెట్టి శీను తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏ ఆర్ టి డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు పోలి నాయుడు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు.మండల సిఐటియు కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా తో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద కరపత్రాలు బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిరంకుశ కార్మిక వ్యతిరేక నిర్ణయాల వల్ల రవాణా రంగం తీవ్ర సంక్షోభంలోనికి నెట్టబడింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ జంపన వెంకటపతి, కార్యదర్శి పైడి పాముల వెంకటేశ్వరరావు, బండారు కన్నా ఆటో కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** స్థానిక బస్టాండ్ సెంటర్లోని భవన నిర్మాణ కార్మికులతో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పంచల నరసింహారావు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర ఏళ్ళు గడిచిన నేటికీ ఒక పథకం అయినా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐటియూతో పాటు అనుబంధం ఉన్న అన్ని రంగాల కార్మికులు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. **ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్:** రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఫిబ్రవరి 16 న జరిగే గ్రామీణ బంధు సమ్మెను జయప్రదం చేయాలని రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేత ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన బాపులపాడులోని లయన్స్ క్లబ్ ఆవరణలో బుధవారం రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి హనుమాన్ జంక్షన్ శాఖ ఆద్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించి గ్రామీణ భారత్ బంద్ గోడ పత్రికను విడుదల చేశారు. సమావేశంలో ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని తేవాలని ఢిల్లీలో శాంతీయుతంగా ప్రదర్శన చేయడానికి వస్తున్న పంజాబ్, హర్యాన రైతులపై భాష్పవాయువు గోళాలు, జల ఫిరంగులతో పోలీసులు దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కు భారతరత్న ఇవ్వడం హర్షణీయమని ఆయన కమిటీ సూచనల మేరకు అన్ని పంటలకు ఉత్పత్తిలో 50 శాతం కలిపి మద్దతు ధరల చట్టం చేయకపోవడం చాలా దారుణమన్నారు. సిఐటియు నాయకులు బేతా శ్రీనివాసరావు, నల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, సాగులో ఉన్న కౌలు రైతులకే నష్ట పరిహారాలు, భీమా సౌకర్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 న జరిగే గ్రామీణ భారత బంద్ లో రాజకీయాలకు అతీతంగా కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, మండల టీడీపీ పార్టీ అద్యక్షులు దయాల రాజేశ్వరరావు రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి హనుమాన్ జంక్షన్ శాఖ నాయకులు అట్లూరి శ్రీనివాసరావు, కలపాల రాధాకష్ణ, గూడవల్లి రత్నశేఖర్, చలసాని శ్రీనివాసరావు, తోట సాంబశివరావు, పాల్గొన్నారు. **పెనమలూరు :** తాడిగడప సిఐటియు కార్యాలయంలో పెనమలూరు మండలం సిపిఎం నాయకులు ఎస్‌కె కాసిం అధ్యక్షతన పలు పార్టీల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈనెల 16వ తేదీన జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని రౌండ్‌టేబుల్‌లో తీర్మానించారు.ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరికట్ల సురేష్, పెనమలూరు మండలం సిపిఐ నాయకులు బాలస్వామి, బిఎస్‌పి పెనమలూరు మండలం అధ్యక్షులు కోటేశ్వరరావు, పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షులు ఎస్‌కె మస్తాన్ వలి, ఆటో వర్కర్స్ పెనమలూరు మండల సిఐటియు నాయకులు కిలారి బుడ్డియ్య, ఐద్వా మహిళా సంఘం పెనమలూరు మండల కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు యలమల సరళ,ఎఐటియు ఆటో వర్కర్స్ పెనమలూరు మండలం నాయకులు జోజి, పెనమలూరు మండలం కౌలు రైతుసంఘం నాయకులు మదు నాగేశ్వరరావు, రైతు సంఘం పెనమలూరు మండలం నాయకులు నారిని వెంకట్రావు, ఆర్టీసీ రిటైర్ సంఘం సిఐటి యు నాయకులు పోతులూరి శ్రీనివాసరావు, పెనమలూరు మండలం అంగన్వాడీ టీచర్.హెల్పర్స్ సిఐటియు నాయకురాలు వై లక్ష్మీ ప్రసన్న, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకురాలు ్న, జోజి మేరీ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కార్యదర్శి మధిర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** ఈనెల 16 వ తేదీన జరిగే గ్రామీణ బంద్, నిరసన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఎ.పి రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.బుధవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సి.ఐ.టి.యు జిల్లా నాయకులు పరుచూరి ధనశ్రీ, మాజేటి శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు కొమ్మలపాటి రవి మాట్లాడారు. రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధనరావు, రైతు నాయకులు కంఠమనేని మురళీ మోహన్, కైలా లక్ష్మణరావు, వీరంకి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డు నాగరాజు, నాగిశెట్టి కష్ణమూర్తి, బంటుమిల్లి మండలరైతుసంఘం కార్యదర్శి శ్రీ లంకదాసుల అజయ్ ఘోష్ పాల్గొన్నారు.



బంటుమిల్లిలో..

తాడిగడపలో...

మంగినపూడి బీచ్‌లో చెత్త తొలగింపు

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : అందమైన బీచ్ కలుషితంగా మారకుండా మేము సైతం అంటూ ముదినేపల్లి మండలం చేవూరులోని గ్రోవెల్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది సామాజిక బాధ్యతలో భాగంగా సోమవారం స్థానిక మంగినపూడి బీచ్ ను శుభ్రం చేసారు. ఈ సందర్భంగా వారు బీచ్‌లో పేరుకుపోయిన చెత్తను వెలికి తీసి వ్యర్థాలను తరలించారు. తమ సంస్థ గ్రోవెల్ గ్రూప్ 1994లో గ్రోవెల్ ఫార్ములేషన్స్ అనే పేరుతో ప్రారంభమైందని, మంచినీటి మరియు సముద్ర చేపల, వనామీ మరియు టైగర్ రొయ్యల ఫీడ్ లను ఉత్పత్తి చేస్తుందన్నారు. సముద్రం బాగుంటే జీవజాతులు బాగుంటాయని, వాటి సంరక్షణ కోసం సముద్రం అందంగా, స్వచ్ఛంగా ఉంచడం కోసం అందరూ సహకరించాలని గ్రోవల్ సంస్థ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ ఎక్జిక్యూటివ్ సి హెచ్ అరుణ్, హెచ్ ఆర్ మేనేజర్ ఎల్ చౌదరి, సేఫ్టీ మేనేజర్ కె వెంకట ప్రసాద్, టెక్నికల్ సర్వీస్ కో ఆర్డినేటర్ కె బీన, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

బీచ్‌ను క్లీన్ చేస్తున్న దృశ్యం

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థులందరూ ఇష్టంతో చదివి భవిష్యత్తులో మంచిగా స్థిరపడాలని రక్ష ఫౌండేషన్ చైర్ పర్సన్ పడమట స్నిగ్ధ విద్యార్థులకు సూచించారు. బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఆకునూరు ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారాన్ని అందజేశారు .ఈ సందర్భంగా సుమారు 30 రోజులపాటు పదోతరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని అందజే యడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సేవకు ప్రతిరూపంగా రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం సలోమి వైఎస్‌ఆర్సిపి పార్టీ నాయకులు ఏసుబాబు పాల్గొన్నారు

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేజ్ స్పీకర్స్ కు సకాలంలో కూలీ చెల్లించవలసిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిదేనని జిల్లా ఆంబుడ్స్ పర్సన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా తనిఖీలో పాల్గొని పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో వేజ్ సికర్స్‌కు ఏమైనా ఇబ్బందులు ఉన్నా, ఏదైనా అవినీతి జరిగితే తన దష్టికి తీసుకురావాలని కోరారు. ఏదైనా ఇబ్బంది ఉంటే ఫోన్ నెంబర్ 7893755 794, 9154022922 తెలియజేయాలని ఆయన కోరారు. అనంతరం పలు మండలాల్లో జరుగుతున్నా ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పథకం అమలు, వేతన చెల్లింపులు, వారి హక్కులపై వేతన దారులతో అయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఉపాధి హామీ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పుల్వామా మృతులకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఐదు సంవత్సరాల క్రితం పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు టిడిపి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. బుధవారం అవనిగడ్డ రాజీవ్ సెంటర్లో వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో నివాళులర్పించగా అనంతరం వారి ఫోటోలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టి బాబు, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ్, మండలి రామ్మోహన్రావు, కూనప రెడ్డి చంద్రశేఖర్, ఘంటసాల రాజమోహన్రావు, మాదివాడ రత్నారావు పాల్గొన్నారు.

18న ఖోఖో జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గుడివాడ : ఉమ్మడి కృష్ణా జిల్లా ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18 తేదీన పురుషుల, మహిళల ఉమ్మడి కష్ణా జిల్లా ఖోఖో జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మడక ప్రసాద్, ఎం వి సత ప్రసాద్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలు గుడివాడ ఎస్.పి.ఎస్ మున్సిపల్ హై స్కూల్‌లో నిర్వహిస్తునట్లు తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్‌కార్డు, మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో 18 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన జట్లు ఈనెల 24 నుంచి 26 వరకు సామర్ల కోటలో జరిగే అంతరజిల్లాల పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

'సెయింట్ జాన్స్' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-బంటుమిల్లి : విద్యార్థి దశ నుండి సజనాత్మకత పరిశోధన రంగాల్లో పురాభివద్ధి కొరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మాణిక్ అవార్డుకు 2023-24 సంవత్స రానికి సెయింట్ జాన్స స్కూల్ విద్యార్థి నున్న భాగ్యదయ్ ఎంపిక య్యారు. విద్యార్థి తయారు చేసిన జీప్ పిక్స్ రే మిషన్ ప్రాజెక్టును స్పెయిన్ స్పియర్ ఇన్స్పైర్ మాణిక్ ఎగ్జిబిషన్ నందు ప్రదర్శించడానికి విద్యార్థికి ప్రభుత్వ ప్రోత్సాహంగా పదివేల రూపాయలు జమ చేయనుంది. 2022-23 సంవత్సరంలో ఇన్స్పైర్ మాణిక్ అవార్డుకి ఎంపికైన విద్యార్థిని దాసరి మేఘన పదో తరగతి చేసిన డబల్ సెక్యూరిటీ బ్యాంకింగ్ సిస్టంను బుధవారం విజయవాడ జిల్లా స్థాయిలో జరుగుతున్న ఇన్స్పైర్ మాణిక్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సాబుజాన్ ప్రిన్సిపల్ ఝాన్సీ సాబ్ , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

బయోగ్యాస్ ప్లాంట్, గోల్డ్ క్లస్టర్లతో ఉపాధి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఎన్‌టిఆర్ జిల్లాలో ఏర్పాటు కానున్న బయోగ్యాస్ ప్లాంటుతో పాటు ప్రారంభమైన గోల్డ్ క్లస్టర్‌తో సుస్థిర ఉపాధి, ఆదాయ అవకాశాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్. పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో కలిసి బుధవారం సచివాలయం నుంచి వర్చువల్‌గా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా పరిటాల గ్రామంలో ఏర్పాటు చేయనున్న రిలయన్స్ బయో ఎనర్జీ-సీబీజీ ప్లాంట్‌కు శంకుస్థాపన, జగ్గయ్యపేటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) నిధులు రూ.8 కోట్లతో ఏర్పాటు చేసిన గోల్డ్ క్లస్టర్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వర్చువల్‌గా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండి శివశక్తి పుణ్యశీల, డీఐసీ జీఎం ఎ.సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ బి.సాంబయ్య హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ రిలయన్స్, విశ్వరూప గోల్డ్ స్మిత్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి రిలయన్స్ బయో ఎనర్జీ-సీబీజీ ప్లాంట్ శంకుస్థాపన, జగ్గయ్యపేట గోల్డ్ క్లస్టర్ ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిలయన్స్ బయో ఎనర్జీ-కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంటు ద్వారా వ్యవసాయ వ్యర్థాల నుంచి బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ఉత్పత్తి జరుగుతుందని, దీంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. గోల్డ్ క్లస్టర్‌తో జగ్గయ్యపేట నియోజకవర్గంలో 800 వరకు సూక్ష్మ, చిన్న యూనిట్లకు లబ్ధి చేకూరుతుందని.. ప్రత్యక్షంగా, పరోక్షంగా అదనంగా 1,365 మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ మేనేజర్ వి.శ్రీచరణ్, అసిస్టెంట్ మేనేజర్లు సీహెచ్ వెంకటేష్, చిట్టిబాబు, విశ్వరూప గోల్డ్ స్మిత్ ఫౌండేషన్ డైరెక్టర్లు ఎం.రామకృష్ణ, టి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యకు నివాళి

ఎపికి రెండో ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బీవీ విజయభారతి తదితరులు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జిల్లా అభివద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం జరుగుతోందని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. ఎంపీ కేశినేని నాని ఎంపీల్యాడ్స్ నిధులు రూ.30 లక్షలతో కలెక్టరేట్‌లో నిర్మించనున్న సమావేశమందిరం, రికార్డ్‌రూంలకు సంబంధించి ఎంపీ కేశినేని నాని, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.

మొదటిపేజీ తరువాయి

ధాన్యం డబ్బులేవీ..?

టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా. బిపిటి రకం ధాన్యం బహిరంగ మార్కెట్‌లో నేరుగా విక్రయించుకున్న 7.5 లక్షల టన్నులు సేకరించాల్సి ఉంది. గత ఏడాది నవంబర్ 15వ తేదీ నుంచి ఆర్బీకెల ద్వారా ధాన్యం సేకరణ ప్రారంభించారు. ఆర్బీకెల ద్వారా 51,750 మంది రైతుల నుంచి ఇప్పటి వరకు రూ.984.86 కోట్లు విలువ కలిగిన 4,59,758 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించారు. జనవరి 13వ తేదీ వరకు రూ.678.34 కోట్లు చెల్లించారు. జనవరి 13 తర్వాత ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు నగదు జమ కాలేదు. దీంతో రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుప్ప నూర్పిడి చేసిన వ్యవసాయ కార్మికులకు, ట్రాక్టర్ కిరాయిలకు చెల్లించడానికి రెండో పంటగా సాగు చేస్తున్న మినుముకు పురుగుమందులు, తెగుళ్ల మందులు కొనుగోలుకు అప్పుల కోసం తిప్పలపడాల్సి వస్తోంది.

పురుగు మందులు అప్పు తెస్తే అదనపు భారం !

రబీలో మినుము సాగు చేసిన రైతులు పంట సంరక్షణకు వారం లేదా పది రోజులకు ఒకసారి పురుగుమందులు, తెగుళ్ల మందులు పిచికారి చేయాల్సి ఉంటుంది. 80 రోజుల పంట కాలంలో పూతకు వచ్చిన తర్వాత నాలుగు నుంచి ఐదు పర్యాయాలు మందులు పిచికారీ చేస్తారు. ఈ మందులు ఖరీదు ఎక్కువగానే ఉంటుంది. ఒక్క ఎకరాకు ఒక్కసారి పిచికారీ చేయడానికి రూ. రెండు వేల నుంచి మూడు వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం ధాన్యం అమ్మిన నగదు జమ చేయకపోవడంతో ఎరువులు పురుగుమందులను దుకాణాల్లో రైతులు అప్పు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అప్పు తీసుకునే రైతులకు నూటికి రూ. 20 నుంచి రూ. 30 వరకు అదనంగా దుకాణ యజమానులు రైతు పేరుతో అప్పు పద్దులో రాస్తున్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

తీవ్రమైన మానసిక వేదనకు గురిచేస్తోందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, రోజువారి పద్ధతిలో పని చేస్తున్న మధ్యతరగతి వర్గానికి చెందిన ప్రతి ఉద్యోగికి ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు ఉన్నాయన్నారు. 12వ పిఆర్‌సి కమీషన్ వేసినప్పటికీ నేటికీ ఏ మాత్రం ప్రగతి లేదని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే మధ్యంతర భృతి (ఐఆర్) 30 శాతం ప్రకటించాలన్నారు. ఆర్టీసీ సంస్థ ప్రభుత్వంలో విలీనం అయిన తరువాత అనేక సమస్యలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జెఎసి కార్యదర్శి ఎండి ఇక్బాల్, నాయకులు హరినాథ్ బాబు, యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నాయకులు రవీంద్రబాబు, ఎస్‌టియు నాయకులు కిషోర్, శ్రీనివాసరావు, పబ్లిక్ సెక్టార్ నాయకులు సాంబశివరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు సాయిరాం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు జానీబాష, ఉపాధ్యాయ సంఘ నాయకులు రెడ్డమ్మ, విజయవాడ నగర శాఖ నాయకులు శ్రీరామ్, సంపత్ కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు జి.నారాయణరావు, విష్ణువర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ సూర్యారావుపేటలోని కర్ణాటి రామ్మోహన్‌రావు మున్సిపల్ హైస్కూల్‌ను బుధవారం జిల్లా పాఠశాల విద్య అధికారి (డీఎస్ఈవో) యు.వి.సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్వరలో పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు

ఏ విధంగా సన్నద్ధమవుతున్నారనే అంశాన్ని పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మనస్సు ఏకాగ్రతలతో చదువుపై దష్టిపెట్టినప్పుడు మంచి ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలల్లో అధునాతనమైన మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. 8, 9వ తరగతి విద్యార్థుల బైజూస్ కంటెంట్ ట్యాబ్‌ల వినియోగాన్ని డీఎస్ఈవో పరిశీలించారు. అదే విధంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ తీరును కూడా పరిశీలించారు.

IN THE COURT OF THE 3rd. ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.A.No.213/ 2019 in O.S.No.500/2019
Between:
Manukonda Adinarayana Reddy and Another ... Petitioner / Plaintiff
AND
Pathan Nazimunni and others .... Respondents / Defendants
To,
1. Uppa Venkateswara Rao, S/o. Guravaiah, R/o. D.No.4-2-35, Community Hall Street, Anjaneya Vagu, Vijayawada-1, R2/D2.
2. Kallepalli Pavankumar Varma, S/o. Ramachandra Rao, R/o. D.No.8-3-229/D/44B, Flat No. 101, Jubli Hills Road, Hyderabad. R4/D4.

పై నెంబరు పిటిషన్ / దావాలోని 2 మరియు 4 రెస్పాండెంట్లు / ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు, సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-02-2024న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ / దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 26-02-2024
కునుకు రాజశేఖర్, న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ-3.

IN THE COURT OF THE 3rd. ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.A.No.214/ 2019 in O.S.No.500/2019
Between:
Manukonda Adinarayana Reddy and Another ... Petitioner / Plaintiff
AND
Pathan Nazimunni and others .... Respondents / Defendants
To,
1. Uppa Venkateswara Rao, S/o. Guravaiah, R/o. D.No.4-2-35, Community Hall Street, Anjaneya Vagu, Vijayawada-1, R2/D2.
2. Kallepalli Pavankumar Varma, S/o. Ramachandra Rao, R/o. D.No.8-3-229/D/44B, Flat No. 101, Jubli Hills Road, Hyderabad. R4/D4.

పై నెంబరు పిటిషన్ / దావాలోని 2 మరియు 4 రెస్పాండెంట్లు / ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు, సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-02-2024న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ / దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 26-02-2024
కునుకు రాజశేఖర్, న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ-3.

గ్రామపంచాయతీ కార్యాలయం, రామచంద్రాపురం
టెండరు ప్రకటన
ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 — **తేది : 13-02-2024**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, రామచంద్రాపురం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2024 నుండి ది.31-03-2025 వరకు పని చేయుటకు ది. 23-02-2024వ తేదీ ఉదయం 10-00 గం.ల నుండి 12-00 గం.ల వరకు ఈ దిగువ తెలిపిన పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రామచంద్రాపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని, లేదా వారిచే అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 1-00 గం.టకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	రక్షిత మంచినీటి సరఫరా పథకం మోటారు ఆపరేటర్-1	ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు	రూ.1000-00

కార్యదర్శి నోట్ : పంచాయతీ నిదుల నిల్వలను బట్టి వేతనము చెల్లించబడును. గతంలో అనుభవము కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం/- పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, రామచంద్రాపురం.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT MANGALAGIRI
I.A.NO.686 of 2023 &
I.A.NO.575/2022 IN O.S.NO.59/2022
Between:
Meer Nasar Hussain ... Plaintiff
AND
1. Pathan Fathima
2. Kanala Prabhu Krishna
3. The Sub Registrar, Registrar Office, Mangalagiri Guntur District ... Defendants
4. M/s Shriram Transport Finance Company Limited, Gudavalli Vari Street, Governorpet, Vijayawada .... Proposed Defendant

To,
R2: Kanala Prabhu Krishna, S/o Srinivasarao, resident of D.No.27-24-12, Katragadda vari Street, Bucking hampet, Vijayawada - 520002, Krishna District.
Take notice that the Hon'ble Senior Civil Judge Court at Mangaligiri was pleased to order notice to you through paper publication returnable on 01.03.2024 in I.A.No.686/2023 & I.A.No.575/2022 in O.S.59/2022. Be present either in person or through an Advocate before the Hon'ble Senior Civil Judge Court, Mangalagiri on 01.03.2024 at 10.30 a.m, failing which the matter will be decided in your absence.
Syed Shaji Sultan Moosavi
Advocate for the Petitioner
Vijayawada — Dt: 13.02.2024

IN THE COURT OF THE 3rd. ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.A.No.215/ 2019 in O.S.No.500/2019
Between:
Manukonda Adinarayana Reddy and Another ... Petitioner / Plaintiff
AND
Pathan Nazimunni and others .... Respondents / Defendants
To,
1. Uppa Venkateswara Rao, S/o. Guravaiah, R/o. D.No.4-2-35, Community Hall Street, Anjaneya Vagu, Vijayawada-1, R2/D2.
2. Kallepalli Pavankumar Varma, S/o. Ramachandra Rao, R/o. D.No.8-3-229/D/44B, Flat No. 101, Jubli Hills Road, Hyderabad. R4/D4.

పై నెంబరు పిటిషన్ / దావాలోని 2 మరియు 4 రెస్పాండెంట్లు / ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు నోటీసులు, సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-02-2024న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ / దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 26-02-2024
కునుకు రాజశేఖర్, న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ-3.

IN THE COURT OF THE 3rd. ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.No.500/2019
Between:
Manukonda Adinarayana Reddy and Another ... Plaintiff
AND
Pathan Nazimunni and others .... Defendants
To,
1. Uppa Venkateswara Rao, S/o. Guravaiah, R/o. D.No.4-2-35, Community Hall Street, Anjaneya Vagu, Vijayawada-1, D2.
2. Kallepalli Pavankumar Varma, S/o. Ramachandra Rao, R/o. D.No.8-3-229/D/44B, Flat No. 101, Jubli Hills Road, Hyderabad. D4.

పై నెంబరు దావాలోని 2 మరియు 4 ప్రతివాదులు అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-02-2024న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 26-02-2024
కునుకు రాజశేఖర్, న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ-3.

గ్రామ పంచాయతీ కార్యాలయం - అంగలూరు
గుడ్లవల్లేరు మండలం
టెండరు ప్రకటన
ఆర్.ఓ.సి.నెం:08/2024 — **తేదీ: 09.02.2024**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, అంగలూరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ నుదహరించిన పనులు ది. 1-4-2024 నుండి 31-3-2025 వరకు అనగా ఒక సం॥ కాలము పనిచేయుటకుగాను ది. 24-02-2024వ తేదీ శనివారం ఉదయం 11 గం.ల నుండి 1 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రం
1.	నీటి సరఫరా నిర్వహణ-2 (ఇద్దరు) వ్యక్తుల సేవలు	1.4.2024 నుండి 31.3.2025 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధిలైట్లు నిర్వహణ-1 వ్యక్తి సేవలు	"	"
3.	పారిశుధ్య నిర్వహణకు-4 (నలుగురు) వ్యక్తుల సేవలు	"	"

నోట్ : 1.గతంలో పనిచేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2.గ్రామ పంచాయతీ నిధులను నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం॥ మేడేపల్లి రవికుమార్
సర్పంచ్,
అంగలూరు గ్రామపంచాయతీ.

సం॥ వి.ఎలిషారావు,
పంచాయతీ కార్యదర్శి
అంగలూరు గ్రామపంచాయతీ.

దామోదరం సంజీవయ్యకు నివాళి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు.జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య గారి 103వ జయంతి కార్యక్రమం బుధవారం కలెక్టరేట్ స్పందన హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విక్టర్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత దామోదరం సంజీవయ్య చిత్రపటానికి ఎస్సీ కమిషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్ పి.రాజబాబు, డిఆర్వో , అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ కష్టపడిన వారు ఉన్నత శిఖరాలు చేరుకుంటారని, అందుకు దామోదరం సంజీవయ్య జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆనాటి సామాజిక పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని అత్యున్నత స్థాయికి ఎదిగిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు, దళిత సంఘాల నాయకులు కొడమంచి చంద్రశేఖర్ బేతపూడి రవి, ఎగోని గాంధీ, డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు పాల్గొన్నారు.

అవనిగడ్డలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ : దామోదర సంజీవయ్య జయంతిని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవయ్య నిరాడంబర జీవితాన్ని రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దండమూడి చౌదరి, యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు, మాచవరపు ఆదినారాయణ, కర్ర సుధాకర్ పాల్గొన్నారు

సాయం అందిస్తున్న దృశ్యం

విద్యార్థినులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : ఇద్దరు విద్యార్థుల ఉన్నత చదువుకు ఎమ్మెల్యే వంశీ తఆర్థిక సహాయం అందించారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన చింతల మాధుర్య, చింతల హారిక చదువు నిమిత్తం ఎమ్మెల్యే వంశీ మంజూరు చేసిన 20వేల రూపాయల ఆర్థికసాయాన్ని బుధవారం పీఏసీఎస్ డైరెక్టర్ గూడవల్లి సుధాకర్ విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోర్ల ఆంజనేయులు, అత్మూరి బాలాజీ, కోడేబోయినబాబి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కోకనారాయణ పాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకష్ణ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వీరనాల నాంచారయ్య, చందన కోటేశ్వరావు, చోడగం శ్రీనివాసరావులు బండి రామకష్ణ కు దేవాలయ నిర్మాణం గూర్చి వివరించి అనంతరం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు దాసరి ఉమాసాయిరాం, చోడగం వినాయక్, శాయనసురేష్, మచిలీపట్నం జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, వంపు గడవలచౌదరి, కూనపురెడ్డి ప్రసాద్, మోకారవి పాల్గొన్నారు.

పెదపారుపూడిలో 'పల్లెబాట'

ప్రజాశక్తి పెదపారుపూడి : టిడిపి-జనసేన పోటీ చేసే ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని నియోజకవర్గ ఇన్చార్జి హెూటల్ కుమార్ రాజా అన్నారు. మండలంలోని భూషణగుల్ల, మహేశ్వరపురం, గురువిందగుంట, పెదపారుపూడి తదితరు గ్రామాలలో బుధవారం పల్లెబాట కార్యక్రమాన్ని వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ల కుమార్‌రాజా ప్రతి ఇంటికి వెళుతూ టిడిపి అమలు చేయబోయే మ్యానిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చల్సాని రమేష్ చౌదరి, సర్పంచి చప్పిడి సమీరా కిషోర్, సూరపునేని రమణబాబు, నత్త వాణి, మేడేపల్లి రవి, కలపాల కిషోర్ పాల్గొన్నారు

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-పమిడిముక్కల : సృజనాత్మక, వికాసాన్ని బట్టి పిల్లలకు విద్య బోధన చేయాలని అంగన్వాడి సూపర్వైజర్ ఉషా అన్నారు. బుధవారం పమిడిముక్కలలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు ఆటలతో కూడిన విద్యను అందించాలని, అంగన్వాడి కేంద్రాల పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. అంగన్వాడి టీచర్లు ఆయాల పాల్గొన్నారు

శాస్త్రీయ పద్ధతిలో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి

ప్రజాశక్తి-పెడన : రైతులు ఆరుతడి పంటలను శాస్త్రీయ పద్ధతిలో సాగు చేసుకోవాలని జిల్లా రిసోర్స్ ట్రైనింగ్ సెంటర్ కోఆర్డినేటర్ జ్యోతి రమణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కూడూరు గ్రామంలో మినుము పంటలను జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారిని వీర పద్మజాతో కలిసి ఆ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు వివరించారు. ఆరుతడి పంటలకు పెట్టుబడి తక్కువ పెట్టి అధిక దిగుబడి ఎలా పొందాలో చెప్పారు. ఒక్క దశ నుంచి ఆయా పురుగుమందులు పిచికారి చేయడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు. మొక్కలకు పోషక విలువలు ఎలా అందజేయాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా రైతు కొంతమంది రైతులు ఆయా తెగుళ్ళకు నాలుగు నుంచి ఐదు రకాలు మందులను ఒకేసారి పిచికారి చేస్తున్నారని వాటి వలన మొక్కలకు ఎటువంటి లబ్ధి చేకూరాదన్నారు. వ్యవసాయానికి, ఆరుతడి పంటలకు వచ్చే తెగుళ్ల చీడ పీడలును ఎలా నివారించాలో ఏ ఏ మందులు పిచికారి చేయాలో ఆయా గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలు కేంద్రాల్లోని వ్యవసాయ సంచాలకులను సలహాలు సూచనలు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సలహా మండలి చైర్మన్ కాగిత వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, గ్రామ వ్యవసాయ సంచాలకులు మంజూష, రైతు భరోసా కేంద్రంలోని సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జ్యోతి రమణి

ఆరో రోజుకు మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రతిఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని నారయ అప్పారావుపేట గ్రామ సర్పంచ్ ఎన్ నాగరాజు అన్నారు. బుధవారం ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఆరవ రోజు మెగా వైద్య శిబిరాన్ని నారయ్యఅప్పారావుపేటలో నిర్వహించారు. విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ కు సంబంధించిన గుండె, కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ అచ్యుతబాబు డాక్టర్ రమేష్ ల బృందం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, ఈసీజీ,ఏకో తదితర పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. అదేవిదంగా అమరావతి కంటి ఆసుపత్రి నుండి డాక్టర్ వేణు నాదెండ్ల, దుహిత దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ ఎన్ వరుణ్ ప్రియాంక వారి సిబ్బంది తో క్యాంపు లో పలువురకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీ హరి బాబు, విద్యార్దిని విద్యార్థులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హోల్‌సేల్ మార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని శ్రీలంకమ్మ అమ్మవారి ఆలయం పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన ఫార్మర్స్ పరివార్ హోల్‌సేల్ మార్ట్ను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రైతులు పండించిన ఆహార ఉత్పత్తులు మహిళలు తయారుచేసే పచ్చళ్ళు పిండ వంటలను మధ్య దళారులు లేకుండా నేరుగా కొనుగోలు చేసి మార్కెట్ సదుపాయం కల్పిస్తున్న ఫార్మర్స్ పరివార్ మార్ట్ ద్వారా కొనుగోలు చేసి ప్రోత్సహించాలని సూచించారు. ఫార్మర్స్ పరివార్ సీఈవో తుర్లపాటి సురేష్ మాట్లాడుతూ రైతులు పండించిన ఉత్పత్తులను మహిళలు తయారుచేసిన పచ్చళ్ళు పిండివంటలను సింగపూర్ మలేషియా ఐలాండ్ శ్రీలంక లాంటి దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. మాల్ట్ మేనేజర్ సాయి జోష్ణ, ఎంపీపీ తుంగల సుమతీ దేవి ఆర్ అండ్ బి డి ఈ జీ వరలక్ష్మి, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ ఏరియా కోఆర్డినేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'అడుగుదాం ఆంధ్ర' గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో వైసిపి పాలన పూర్తిగా విలువలు కోల్పోయిందని మాజీ ఉపసభాపతి మండలి వద్ద ప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. బుధవారం అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో తలపెట్టిన 'అడుగుదాం ఆంధ్ర' కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర అధోగతి పాలైందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేక పరిశ్రమలు రాక అన్ని రంగాల్లో తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ముఖ్యంగా యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించ కుండా పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంతో పోరాడితే తప్ప సాధించలేమని ప్రతి ఒక్కరూ రోడ్డు పైకి వస్తున్నారని, ప్రభుత్వ ఉపాధ్యా యులు అంగన్వాడి ఉద్యోగులు డిఎస్సీ అభ్యర్థులు ఇటీవల కాలంలో చేసిన పోరాటాలను ఉదహరించారు. మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చి దగా డిఎస్సి ప్రకటించారన్నారు.

అబ్దుల్ కరీం మృతికి నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్, వైసీపీ మైనారిటీ నాయకుడు అబ్దుల్ కరీం మృతి వైసీపీకి తీరని లోటు అని అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు, మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ సింహాద్రి రమేష్ బాబు అన్నారు. బుధవారం చల్లపల్లి రాధానగరులో కరీం భౌతిక కాయాన్ని ఆయన సందర్శించి నివాళులు అర్పించారు. మతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసీపీ మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని), జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, రాజులపాటి శివప్రసాద్, ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, పార్టీ నాయకులు సయ్యద్ జహీర్, అబ్దుల్ కమాల్, అబ్దుల్ అర్షద్ షేక్ నబీఘోరీ నివాళులు అర్పించారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ఏలూరురోడ్డులోని వెంకటేశ్వర రెస్టారెంట్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలసి వెనిగండ్ల రాము బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16లోగా ఈకేవైసి నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఈ నెల 16వ తేదీ లోగా రబీ సీజన్ లోని పంట వివరాలను వ్యవసాయ శాఖ సహాయకుల వద్ద రైతులు ఈకేవైసీ నమోదు చేసుకోవాలని మండల వ్యవస్థాయ శాఖ అధికారిణి సింధు బుధవారం తెలిపారు. రైతులు ఆధార్ కార్డుతో గ్రామ సచివాలయంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించవలెను సూచించారు

మట్టిఖర్చులు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో గత ఏడాది డిసెంబర్ 24న మృతిచెందిన గుడివాక పూర్ణచంద్రరావు మట్టి ఖర్చుల నిమిత్తం కేడిసిసి బ్యాంక్ సౌజన్యంతో అవనిగడ్డ పిఎసిఎస్ ద్వారా రూ పదివేల సహాయాన్ని చెక్కు రూపంలో బుధవారం అందజేశారు. పిఎసిఎస్ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు చేతుల మీదుగా మతుడు కుమారుడు గుడివాక శ్రీరామకష్ణ కు అందజేశారు. పిఎసిఎస్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సెక్రటరీ ఆర్ అమ్మారావు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడరూరల్: గుడివాడ మండలం మల్లాయ పాలెంలో బుధవారం ఎమ్మెల్యే కొడాలి నాని పర్యటించారు. గ్రామంలోని సయ్యద్ హజరత్ సాలర్ షా అవులియా బాబా దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామంలో రూ.కోటి పదకొండు లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఈ సందర్భంగా నాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దే పుష్పరాణి, వైకాపా నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మండల పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, మురారి నగేష్, పాలేటి చంటి, షేక్ బాజి, షేక్ సయ్యద్, షాకీర్, ఘంటా సురేష్, తాజుద్దీన్, షమ్ము, తదితరులు పాల్గొన్నారు.

హెలికాప్టర్ లేకపోతే పవన్ కళ్యాణ్ ప్రయాణం చేయలేరా..?

ఇళ్ల మధ్య హెలికాప్టర్ దిగడానికి అధికారులు ఒప్పుకోకపోవడంతో పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటన వాయిదా వేసుకున్నాడని, అతని నైజాన్ని ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. జనంలోకి వెళితే ఎన్ని సీట్లలో పోటి చేస్తామని క్యాడర్ అడుగుతారనే భయంతోనే దత్త పుత్రుడు భీమవరం వెళ్లేందుకు హెలిక్యాప్టర్‌ను సాకుగా వాడుకున్నారన్నారు. మంగళగిరి నుంచి గంటలో భీమవరం చేరుకునే అవకాశ ముందన్నారు. భీమవరం ఊరి బయట హెలికాప్టర్‌ను ల్యాండింగ్ చేసుకుని అక్కడి నుంచి కారులో వెళ్లవచ్చాన్నారు. భీమవరం ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించుకోవాలని, ఒక వేళ గెలిస్తే హెలికాప్టర్ లేకపోతే ఎమ్మెల్యేగా పవన్ మీ ఊరు రాడని గమనించుకోవాలన్నారు.

పారదర్శకంగా దరఖాస్తుల పరిష్కారం

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని.. ఎలాంటి అపోహలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో వివిధ ఫారాలను పరిష్కరిస్తున్నట్లు డిఆర్ఒ వి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో డిఆర్ఒ వి.శ్రీనివాసరావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అర్హులైన వారు ఓటు నమోదు చేసుకునేలా ప్రోత్సహించడం, తుది జాబితా ప్రచురణ అనంతరం అందిన ఫారాల పరిష్కారం, ఓటింగ్ విధానంపై అవగాహన కార్యక్రమాలు, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో డీవీ కష్ణ (సిపిఐ-ఎం), పి.ఏసుదాసు (ఐఎన్‌సి), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్‌ఆర్‌సిపి), వై.రామయ్య (తెదేపా), కె.గణేష్ (బీజేపీ), కె.పరమేశ్వరరావు (ఆప్), ఎం.వినోద్‌కుమార్ (బీఎస్‌పీ) తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాబూరావు

మున్సిపల్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ : వేతనాలు చెల్లించాలని, ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్మికులు ఆందోళన చేశారు. ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మద్దతు పలికి మాట్లాడారు. సమ్మె సందర్భంలో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయకుండా ప్రభుత్వం మోసగిస్తోందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు, యూనియన్ నేతలు జ్యోతి బసు, ప్రవీణ్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల్లో మున్సిపల్ కాంట్రాక్ట్, కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. వేతనంతో పాటు హెల్త్ అలవెన్సు కలిపి మూలవేతనంగా నిర్ణయించడం, ఇంజనీరింగ్‌తో సహా పలు రకాల కార్మికుల వేతనాల పెంపు, క్యాటగిరీలకు అనుగుణంగా వేతనాలు చెల్లింపు, రద్దు చేసిన సంక్షేమ పథకాలు పునరుద్ధరించడం, మరణించిన కార్మికులకు ఆర్థిక సహాయం తదితర అంశాలపై అంగీకరించి కూడా ఆదేశాలు ఇవ్వకపోవడం మోసపూరితమన్నారు. ఈ ఆందోళనలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు జ్యోతిబాసు, సిఐటియు నేత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఉదయం చిరస్మరణీయులు దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు మేనేజర్ బి.శ్రీనివాసరావు, కార్పొరేషన్ సిబ్బంది సమక్షంలో దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రభాకర్ రావు మేనేజర్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ 1961లో విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం శంకుస్థాపన దామోదరం సంజీవయ్య చేశారని, సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్‌రావు, మేనేజర్ బి.శ్రీనివాసరావుతో పాటు కార్పొరేషన్ సిబ్బంది అందరూ పాల్గొని ఘన నివాళు లర్పించారు. **తిరువూరు :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జన్మదిన వేడుకలను తిరువూరు మండల పరిషత్ కార్యాలయం అధికారులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ ఎస్.నాగే శ్వరరావు సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంజీవయ్య జయంతిని నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.

లిటిల్ బ్రైన్స్‌లో అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : సిద్దార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలలో బుధవారం పాఠశాల ఆవరణలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు పలవురు నగర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుధ ప్రవీణ ముక్తేవి మాట్లాడుతూ కొత్తగా విద్యా సంస్థలో చేరే చిన్నారుల కోసం వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రతి ఏటా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు ఉచితంగా పలక, పుస్తకాలు

అందించినట్లు తెలిపారు. లిటిల్ బ్రైన్స్ పాఠశాల డైరెక్టర్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించి వారికి నూతన పుస్తకాలను, పలకలను అందచేసినట్లు తెలిపారు.

18న ఓపెన్ చదరంగం పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ది విజయవాడ చెస్ అసోసియేషన్, జూనియర్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ ఆదివారం నగరంలోని డాన్ బోస్కో స్కూల్ సీబీఎస్సీ, కార్మెల్ నగర్ గుణదల నందు ఎన్టీఆర్ జిల్లా స్థాయి ఓపెన్ చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు, నిర్వహకులు మందుల రాజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు రూ.15000 నగదు ప్రోత్సాహకరం తో పాటు ట్రోఫీలు మెడల్స్ సర్టిఫికెట్స్ ఇస్తున్నట్లు, తెలిపారు .విద్యార్థిని విద్యార్థులు తో పాటు అన్ని వయస్సుల వారు ఈ పోటీలలో పాల్గొనవచ్చు అని, క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయాలు ఉంటాయని అన్నారు. ఈ చదరంగ పోటీలను విజయవంతం చేయాలని

స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రెవరెండ్ ఫాదర్ పి భాస్కర్ కోరారు. ఈ పోటీలకు సంబంధించిన గోడ ప్రతులను ఆయన విడుదల చేశారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 92 46 18 18 58. ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

కరాటేలో 'బెజవాడ రాజారావు' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ గొల్లపూడిలోని టిడిపి హాల్‌లో ఈనెల 11వ తేదీన నిర్వహించిన మొదటి ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే చాంపియన్‌షిప్ -2024 పోటీలలో విద్యాధరపురం అరవింద వీధిలో గల బెజవాడ రాజారావు హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ చాటడం పట్ల బుధవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాటశాల కరెస్పాండెంట్ బెజవాడ రాజారావు మాట్లాడుతూ తమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న

విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు

పఠాన్ జుబేదా కరాటే పోటీల్లో పాల్గొని తన ప్రతిభ కనబర్చటం సంతోషదాయకంగా ఉందన్నారు. కాటా విభాగంలో అలాగే కుమితి విభాగాలలో పఠాన్ జుబేద ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించటం పట్ల పాఠశాల కరెస్పాండెంట్ బెజవాడ రాజా రావు విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జెబేదను అభినందించారు.

హామీలు అమలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు 16 రోజుల సమ్మె కాల హామీలను అమలు చేయాలని కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని, కొండపల్లి మున్సిపాలిటీ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులకు ప్రతి బుధవారం ఓపూట శెలవు అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్ సెమిస్కిల్డ్ జీతాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ ఏఈ సాయి గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సూరిబాబు, ఉపాధ్యక్షులు దేవుళ్ళు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

జగ్గయ్యపేట: ఏపీ జెఎసి ఇచ్చిన ఉద్యమ కార్యాచరణ పిలుపుమేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు, సచివాలయ ఉద్యోగులు, పెన్షనర్లు, ఆర్థిక ప్రయోజనాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగ్గయ్యపేట ఏ.పీ జేఏసి అధ్యక్షుడు బొమ్మి

జగ్గయ్యపేటలో నల్లబ్యాడ్జీలతో నిరసన

వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగింది. **వీరులపాడు :** ఎపి జెఎసి పిలుపుమేరకు బుధవారం ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. మండలంలో అన్ని మండలాల జిల్లా పరిషత్ పాఠశాలలు ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ సమస్యలు పరిష్కరిం చాలని న్యాయమైన డిమాండ్ చేశారు.


వీరులపాడులో నల్లబ్యాడ్జీలతో నిరసన

మాట్లాడుతున్న బాబూరావు

ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్లపై సమావేశం

విజయవాడ : 60 వ డివిజన్ వాంబే కాలనీ లో ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ ఇతర సమ స్యలను పరిష్కారం చేయాలని సిఐటియు - ప్రజా సంఘాల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాలు జిల్లా, నగర నాయకులు కె శ్రీదేవి, భూపతి రమణారావు, కె.దుర్గారావు, యం.బాబురావు, ఎస్.కె పీరు,హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని వాకదాని లలితా భవాని పెద్ద పేగు క్యాన్సర్‌తో బాధపడుతుంది. విద్యార్థిని తల్లిదండ్రులు కూలి పనులు చేసుకునే పేదవారు కావడం చేత కుమార్తె ప్రాణాలు కాపాడుకోవడం కోసం దాతల సహాయం అర్థించారు. దీనిపై స్పందించిన స్పందన, మాన వతా అనే స్వచ్ఛంద సేవా సంస్థలు మాన వతా దక్పథంతో రూ.18వేలు బాలిక వైద్య ఖర్చు నిమి త్తం అందించాయి. యాది సాయని మానవతా ట్రెజరర్ ఈ రాము, ప్రధాన కార్యదర్శి బి.సాం బశివరావు పాఠశాలకు వచ్చి ప్రధానో పాధ్యాయులు పి.పద్మలతకుచెక్కు అందించారు.

ఎంపిడిఒను కలిసిన నాగుల్ మీరా

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉమాదేవిని మండల పరిషత్ కో - ఆప్షన్ సభ్యుడు పఠాన్ నాగుల్ మీరా బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి దుశ్శాలువాతో సత్కరిం చారు. ఆయనతో పాటు కేతనకొండ గ్రామస్థుడు కొమ్మూరి అచ్చారావు ఉన్నారు.

పరిశీలిస్తున సామినేని ఉదయభాను

ఉద్యానవన పనులు పరిశీలన

పెనుగంచిప్రోలు : స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న సామినేని ఉదయభాను విమల ఉద్యానవనం పనులను బుధవారం ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన . మాట్లాడుతూ 20వేల జనాభా గల పెనుగంచి ప్రోలు గ్రామం లో ఈ పార్క్ ఒక తలమానికమని అన్నారు.

చేతిరాతతోనే మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి - తిరువూరు : నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చేతిరాతపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదని, చేతిరాత బావుంటే విద్యార్థులకు మం చి భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ చేతిరాత నిపుణు లు ఎం.మధు తెలిపారు. తిరువూరు మండలం, గాను గపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాషా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేతిరాతపై నిర్వ హించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ గ్రూప్స్, సివిల్ సర్వీస్ పరీక్షలలో అభ్యర్థుల విజయంలో చేతి రాత కీలక పాత్ర పోషి స్తుందన్నారు.

మాట్లాడుతున్న మధు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.